

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శనివారం 23-5-2025 పేజీలు : 8

## పెద్ద వానొస్తే కష్టమే.. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

- అసలు పట్టణంలో డ్రైనేజీలు ఉన్నాయా లేవా అనేలా ఉంది
- చిన్నవానకే ఇలా ఉంటే అదే పెద్ద వాన వస్తే కష్టమే
- నివాసాల మధ్యే మురుగు నీరు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

8



# కరీంనగర్ రైల్వే స్టేషన్ పునః ప్రారంభం

### వర్చువల్ విధానంలో ప్రారంభించిన ప్రధాని మోదీ

**హాజరైన మంత్రులు బండి సంజయ్,పొన్నం ప్రభాకర్**

కరీంనగర్ రూరల్,మే 22 ,ప్రజాజ్యోతి:
అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అభివృద్ధి చేసిన కరీంనగర్ రైల్వే స్టేషన్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం ఉదయం వర్చువల్ విధానంలో పునఃప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు,ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ సహా కొంతమంది నాయకులు ప్రతిదానికి లేఖలు రాసి చేతులు దులుపుకున్నారని ఇప్పుడు ఇంత అభివృద్ధి జరుగుతుంటే ఇదంతా మావల్లే జరిగిందని వాళ్లు ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు,మాటలు కాదు... బుల్లెట్ దిగిందా? లేదా? చూడాలి" అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు.

మిగతా 5లో...



## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి..

**కాంగ్రెస్ పార్టీ సమావేశంలో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

చిగురుమామిడి మే 22(ప్రజా జ్యోతి):
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని,రాబోయే ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశానికి రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

మిగతా 2లో...



## ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రాధాన్యత రంగాలలో రుణాల పంపిణీ మరింత పెంచాలి
- బ్యాంకర్లతో డీసీసీ డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

6లో..

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి..

**గ్రామ శాఖ అధ్యక్షులను ఏకగ్రీవంగాఎన్నుకొండి**

**హుస్నాబాద్ నియోజకవర్గం అంటే మరింత గౌరవం పెంచుతున్న**

**దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు**

**కాంగ్రెస్ పార్టీ సమావేశంలో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**చిగురుమామిడి మే 22(ప్రజా జ్యోతి):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని,రాబోయే ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశానికి రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీ గ్రామగ్రామాన పునవ్యవస్థీకరిస్తూ మండల సమావేశాలు జరుగుతున్నట్లు చెప్పారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి మరింత కష్టపడాలని, తన అసెంబ్లీ ఎన్నికల కన్నా మరింత ఎక్కువ కష్టపడతానని మంత్రి చెప్పారు.ఏమైనా గ్రూపు రాజకీయాలు ఉంటే వాటిని పక్కన పెట్టి కలిసికట్టుగా అన్ని స్థానాల్లో గెలిచేలా ముందుకు వెళ్లాలని చెప్పారు. గ్రామస్థాయిలో కార్యకర్తల్లో నాయకుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు మూడు సంవత్సరాల పైన పనిచేసిన వారికి ప్రమోషన్ వస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ,జడ్పిటిసి అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని,అందుకు పార్టీ కార్యకర్తలు,నాయకులు సైనికుల్లా పని చేయాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి ప్రజాపాలన ప్రభుత్వంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని, అధికారులకు వచ్చిన 48గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,2వందల యూనిట్ల ఉచిత విద్యుత్,5వందలకే గ్యాస్,2లక్షల రూపాయల రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ,సన్న వడ్లకు 500బోనస్,ఆరోగ్యశ్రీ 10లక్షల వరకు చికిత్స,60వేల ఉద్యోగాలు భర్తీ, కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు అనేక కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.ఇంద్రమ్మ ఇండ్ల ను ఎంపికను పారదర్శకంగా చేపడుతున్నామని,ఇందిరమ్మ ఇల్లు రాని వారు అధర్య పడవద్దని సెకండ్ విడుతలో అర్హులందరికీ వచ్చేలా కృషి చేస్తామని చెప్పారు. గతంలో దొడ్డ బియ్యం దారిలోనే అమ్ముకునే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు సన్న బియ్యం అడిగి మరీ తీసుకుంటున్నారని సంతోషం వ్యక్తం



చేశారు. గ్రామాల్లో సీసీ రోడ్లు,తాగునీటి సమస్య లేకుండా అనుచరులు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.హుస్నాబాద్ అంటే ఎక్కడికి వెళ్లిన మరింత గౌరవం పెరిగేలా పనిచేస్తున్నానని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం లో అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తూ సమర్ధవంతంగా పనిచేస్తున్నానని, మరింత బలం చేకూరాలంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను విజయం సాధించేలా కృషి చేయాలని కోరారు.గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేలా గ్రామశాఖ అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని సూచించారు.మండల,గ్రామ,బ్లాక్ అధ్యక్షులకు దరఖాస్తులను కార్యకర్తలు దగ్గర నుండి పీసీసీ పరిశీలకులు రఘునాథ్ రెడ్డి,నమిలా శ్రీనివాస్ లు తీసుకున్నారు.ఈనెల 25వరకు కార్యకర్తల నుండి దరఖాస్తులను స్వీకరిస్తామని ఆసక్తి గల కార్యకర్తలు,నాయకులు 25లోపు తమకు అందజేయాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్,ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి,డైరెక్టర్లు కుదుపుద్దిన్, కూతురు రవీందర్ రెడ్డి, భారతి దేవి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అందేమేకల పరశురాములు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి, మహిళ మండల అధ్యక్షురాలు పోలు స్వప్న,నాయకులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత,వంగర మల్లేశం,కాటం సంపత్ రెడ్డి, మహమ్మద్ బాబు మియా,అందే సురేష్,జిల్లెల రమేష్,బోయిని నరేష్, పలు గ్రామాల గ్రామశాఖల అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు ఎంపికైన జీనియస్ చెస్ క్రీడాకారులు

**క్రీడాకారులనుఅభినందించిన మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్....**



**కరీంనగర్ బ్యూరో, మే 22, (ప్రజాజ్యోతి):** హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో ఈనెల 23 నుండి 25 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి చదరంగ పోటీలకు ఎంపికైన కరీంనగర్ జీనియస్ చెస్ క్రీడాకారులు (బాలుర విభాగం) ఉమాంగ్ సోనీ, దేవేంద్ర సింగ్, శ్రీ వాస్తవ్ , శ్రీహన్ ( బాలికల విభాగం) శ్రీహంసిని, తాన్వి లను గురువారం రోజున కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయ్ అభినందించారు. ఈ సందర్భంగా జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య మాట్లాడుతూ ఈనెల 11 గోదావరిఖనిలో జరిగిన అండర్ 9 చరంగం పోటీలో జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు బాలుర విభాగంలో ఉమాంగ్ సోనీ, దేవేంద్ర సింగ్ శ్రీ వాస్తవ్ , శ్రీహాన్ బాలికల విభాగం మొదటి స్థానం శ్రీ హంసిని రెండవ స్థానం తాన్వి ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి చదరంగా పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 23 నుండి 25 వరకు హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో జరిగే పోటీలలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ కోఆర్డినేటర్ సృజన్, డైరెక్టర్ సీనియర్ కోచ్ కంకటి అనుప్ కుమార్ ,అకాడమీ బాధ్యులు అభిరామ్, రేవిక్ ,అరుణ్ ,నితిన్ ప్రభు, చంద్ర ,శ్రీనిజ ,స్వాతి, వరుణ్ క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 22:** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు గంగారం తదితర గ్రామాల్లో హనుమాన్ జయంతి సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ గురువారం రోజున ప్రత్యేక పూజలు చేపట్టారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య వైస్ చైర్మన్ రాజమల్లు మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద వెంకన్న పోల్సాని సునీల్ రావు రామచంద్రం సంపత్ రమేష్ ఎనగంటి రవి హనుమాన్ దీక్షపరులు తదితరులు పాల్గొన్నారు.


## రామాలయ నిర్మాణానికి రూ. 50,116 విరాళం




**చొప్పదండి, మే 22(ప్రజా జ్యోతి):** హనుమాన్ జయంతి సందర్భంగా చొప్పదండి కోదండ రామాలయం నిర్మాణానికి హైదరాబాద్ వాస్తవ్యులు ఎలిగేటి శంకర్ రు.50,116 విరాళం అందజేశారు.తనకు కుమారుని వరుసయ్యే స్థానిక వ్యాపారి ఎలిగేటి సుధాకర్ ద్వారా విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. దాత కుటుంబానికి కోదండ రాముని ఆశీస్సులు ఉండాలని ఆలయ అనువంశిక అర్చకులు అర్చన చేశారు. ఈ సందర్భంగా దాత తరపున సుధాకర్ ను శాలువాతో సన్మానించారు. ప్రాచీన కాలం నాటి శ్రీ కోదండ రామాలయ నిర్మాణానికి సహకరించు దాతలు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు.

## చౌడాలమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**కోనరావుపేట: మే.22(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని బావుసాయిపేట గ్రామంలో చౌడాలమ్మ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా నాయకులు గొట్టే రుక్మిణి నందు సత్యం ప్రకాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## దళిత వైతాళికుడు సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ: కమిషనర్



**చొప్పదండి, మే 22(ప్రజా జ్యోతి):**
దళిత వైతాళికుడు, సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని చొప్పదండి మున్సిపల్ కమిషనర్ కె.నాగరాజు అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో వర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కమిషనర్ మాట్లాడుతూ ఆది ఆంధ్ర సభ స్థాపకుడు, 1906-1933 మధ్య హైదరాబాద్ సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడని పేర్కొన్నారు. జగన్మిత్రమండలి, మన్య సంఘం, సంఘ సంస్కార నాటక మండలి, అహింస సమాజంలను స్థాపించి హైదరాబాద్ ప్రాంతంలో సంఘసంస్కరణలకై కృషి చేశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ డి. ప్రశాంత్ కుమార్, అకౌంటెంట్ ఏం. నరేందర్, జూనియర్ సహాయకులు కే .శ్రీధర్ రెడ్డి, ఏ. అంజయ్య, ఎన్ .రాజయ్య, బిల్ కలెక్టర్ ఏ. రమాదేవి, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కళాధర్ రాజుకు కన్నీటి వీడ్కోలు.
### అంతిమయాత్రలో జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు.



**జమ్మికుంట, మే22( ప్రజాజ్యోతి ):**
కన్న తల్లిదండ్రులను విద్యాబుద్ధులు నేర్పిన వారిని మర్చిపోయి ఎవరికి వారే యమునా తీరే అనే చంద్రంలో ప్రస్తుత విద్యార్థులు ఉంటున్న నేపథ్యంలో రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కళాధర్ రాజ్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా జమ్మికుంట, హుజురాబాద్ మండలాలలో ఉన్న పూర్వ విద్యార్థుల మనసుల్లో మాత్రం విషాద ఛాయలు అమ్ముకున్నాయి.. వివరాల్లోకి వెళితే హుజురాబాద్ మండలం చెల్పూర్ కి రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కళాధర్ రాజ్ ఫిజికల్ డైరెక్టర్ గా జమ్మికుంట మండలంలో హుజురాబాద్ మండలంలోని పలు పాఠశాలల్లో పనిచేసే వందలాదిమంది విద్యార్థులను పోలీస్ అధికారులుగా పిఈటిలుగా ఫిజికల్ డైరెక్టర్లుగా తీర్చిదిద్ది వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఫిజికల్ డైరెక్టర్ కళాధర్ రాజ్ బుధవారం హైదరాబాదులో తన కుమారిని నివాసం లో అనారోగ్యంతో మృతి చెందాడు. తన స్వగ్రామం హుజురాబాద్ మండలం చెల్పూర్ కి తీసుకురాగా ఆయన స్ఫూర్తితో ఆయన నేర్పిన క్రీడలతో ఉన్నత శిఖరాలలో నిలిచిన శిష్యులు అంతక్రియలకు హాజరై నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొని పాడే మోశారు.. ఈ సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు మాట్లాడుతూ జమ్మికుంట బాయ్స్ హై స్కూల్లో ఉద్యోగం చేపట్టిన నుండి మాలాంటి వందలాదిమంది క్రీడాకారులను తయారు చేసి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పతకాలు సాధించి ఈ ప్రాంతానికి క్రీడారంగంలో విశేష ఖ్యాతిని తీసుకు రావడమే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగులలగా, రాజకీయ నాయకులు తయారు చేసిన ఘనత కళాధర్ రాజ్ కే దక్కుతుందన్నారు. ఆయన మరణం మా కుటుంబాలలో విషాదాన్ని వినిపిందన్నారు. అంతిమయాత్ర కార్యక్రమంలో సీనియర్ జాతీయ క్రీడాకారులు మార్కండేయ, రాజబాబు, సంపత్, అశోక్, కుమార్, ప్రభు, బిక్షపతి, శ్రీనివాస్ , రఘు, మాధవ రెడ్డి, విక్రమ్, రహీం తదితరులు పాల్గొన్నారు.

# అర్థిక సాయం అందజేత

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 22:**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చిన్న రాతుపల్లి గ్రామానికి చెందిన బందెల రాజశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలును కోల్పోయాడు కాలు కోల్పోయి నిరాశీయుడైన బాధిత రాజశేఖర్కు సిఐటియు ఆధ్వర్యంలో సేకరించిన 32 వేల 600 రూపాయలను గురువారం రోజున అందజేసి బాధితుడికి మనోధైర్యాన్ని నింపారు ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడవెల్లి ముత్యంరావు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ బిక్షపతి మొండెం శ్రీనివాస్ సహాయ కార్యదర్శిలు రామాచారి సి పెల్లి రవీందర్ నాయకులు




మేదరి సారయ్య ఆరపల్లి రాజమౌళి ఎం ఏ గౌసుద్దీన్ అంబాల లక్ష్మణ్ కుటుంబీకులు తదితరులు ఉన్నారు.

## ఏరియా ఆస్పత్రిలో వైద్య సేవలను మరింత విస్తృత పరచండి
### సింగరేణి సీ అండ్ ఎండి కి రామగుండం ఎమ్మెల్యే వినతి

**గోదావరిఖని , మే 22 (ప్రజా జ్యోతి):**
గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత విస్తృతం చేయాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ విజ్ఞప్తి చేశారు.గురువారం హైదరాబాద్ లో సింగరేణి భవన్సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. గోదావరిఖని ఏరియా హాస్పిటల్లో మెరుగైన వైద్య సేవలందించేందుకు అనేక కీలక అభ్యర్థనలు చేశారు.గోదావరిఖని ఏరియా హాస్పిటల్ను రామగుండం ప్రాంతంలోనికార్మికులకే కాకుండా మంచిర్యాల, మందమర్రి,శ్రీరాంపూర్,బెల్లంపల్లి,భూపాలపల్లి తదితర ప్రాంతాల నుండి వేలాదిమంది సింగరేణి కార్మికులు,వారి కుటుంబ సభ్యులు వైద్య సేవల కోసం ఆశ్రయిస్తున్నారని, హాస్పిటల్ సదుపాయాలను విస్తరించడం అత్యవసరమని విజ్ఞప్తి చేశారు.శాశ్వత ప్రతిపాదికన స్పెషలిస్ట్ వైద్యుల నియామకం



చేపట్టాలని,న్యూరో ఫిజిషియన్, పెడియాట్రిషియన్,ఈ ఎన్ టి స్పెషలిస్ట్ (కన్ను,ముక్కు,గొంతు), ఓఫ్థాల్మో లాజిస్టు (కంటి వైద్యుడు), రేడియో లాజిస్టు,ఎక్రా ఫిజిషియన్,న్యూరో ఫిజిషియన్ తదితర నియామకాలు జరిగితే కార్మికులకు ప్రాథమికం నుండి స్పెషలిస్టు స్థాయి వరకు సమగ్ర వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని వినతి పత్రం లో పేర్కొన్నారు. 2డి ఇకో,టి ఎం టి టెక్నీషియన్, ఆపరేటర్,ప్రస్తుతం ఉన్న డయాలసిస్ బెడ్స్ సంఖ్యకు అదనంగా 5 బెడ్స్ మంజూరు చేయాలని,గోదావరిఖని ఏరియా హాస్పిటల్ను ఒక ఆధునిక వైద్య సదుపాయాలతో కూడిన వైద్య శాల గా తీర్చి దిద్దాలని ఎమ్మెల్యే కోరారు.అందుకు బలరాం నాయక్ సానుకూలంగా స్పందించారు.వీలైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులకు సూచనలిచ్చారు.

## మావోయిస్టు నంబాల కేశవరావు మృతిపై సుప్రీం కోర్ట్ జడ్జ్ చే న్యాయ విచారణ జరిపించాలి

- బస్టర్ అడవుల్లో కేంద్ర పార మిలిటరీ వెనక్కి రావాలి
- కగార్ ఆపరేషన్ వెంటనే నిలిపివేయాలి
- ఆదివాసీ హక్కుల పోరాట సంఘీబావ వేదిక డిమాండ్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మే 22:**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి నంబాల కేశవ రావు మృతిపై నిరసిస్తూ, బూటకపు ఎన్ కౌంటర్ పై సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జ్ తో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో గురువారం నాడు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి మాట్లాడుతూ రాజ్యాంగంలో జీవించే హక్కు పొందుపరిచి ఉన్నప్పటికీ భారత ప్రభుత్వం, దండకారణ్య%శీ% తో పాటు చత్తీస్ ఘడ్ అడవుల్లో కేంద్ర పారా మిలిటరీ బలగాలు ,డి ఆర్ జి , బలగాలు అడవిలో శోధన ఆపరేషన్ కగార్ తో ఎన్ కౌంటర్ లతో అడవుల్లో జీవించే ఆదివాసిలను మావోయిస్టుల పేర ఎన్కౌంటర్ చేయడం జీవించే హక్కు కాలరాయడమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వమే 2026 మార్చ్ నాటికి మావోయిస్టు విముక్తి భారత్ పేరుతో ఎన్కౌంటర్లను ప్రోత్సహిస్తూ రాజ్యాంగ ప్రజాస్వామ్య హక్కులను స్వేచ్ఛగా జీవించే హక్కును కాల రాస్తుందని, నారాయణపూర్ అడవుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు 27 మంది చనిపోవడం ఎన్కౌంటర్ పై పలు అనుమానాలు వ్యక్త అవుతున్నాయని అన్నారు. 2024 జనవరి 1 నుండి ఇప్పటివరకూ 525 మందిని ఎన్ కౌంటర్ లతో హత్య చేయడం హేమమైన చర్య అని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీ తో శాంతి చర్చలు జరపాలని, మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి నంభాల కేశవ రావు బూటకపు ఎన్ కౌంటర్ సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జ్ చే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కో కన్వీనర్



మార్వాడీ సుదర్శన్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ ముడిమడుగుల మల్లన్న, పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీ తో శాంతి చర్చలు జరపాలని, మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి నంభాల కేశవ రావు బూటకపు ఎన్ కౌంటర్ సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జ్ చే న్యాయ విచారణ జరిపించాలని, ఆదివాసీ ప్రాంతాల్లో సైనిక క్యాంపులను ఎత్తివేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య,పౌరహక్కుల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రవి పౌరహక్కుల సంఘం సహాయ కార్యదర్శి రెడ్డిరాజుల సంపత్సి ఎల్ సి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు నారా వినోద్సిఎల్సి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్ల సుచరితరైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజన్నతెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్ జిల్లా ఉపాధ్యక్షులు గాండ్ల మల్లేశందళిత లిబరేషన్ ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ రామిళ్ల బాపుపౌరహక్కుల సంఘం ఈసీ సభ్యులు బండారి రాజలింగు, శ్రీపతి రాజగోపాల్, ప్రజా సంఘాల నాయకులుండి శంకర్, మంచినీళ్ళ లింగన్న పాల్గొన్నారు.

# కొత్త బదిలీ విధానం రద్దు చేయకపోతే ఉద్యమం తప్పదు

**- కార్మికుల మనోభావాలను గౌరవించండి**

**- ఐఎన్టియుసి ఆర్జీ-3 ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి**



**రామగిరి, మే 22 (ప్రజాజ్యోతి) :**
సింగరేణి బదిలీ విధానాలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, వెంటనే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఐఎన్టీయూసీ ఆర్జీ త్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట.రవీందర్ రెడ్డి సెంటినరీ కాలనీ లోని శ్రీపాద భవన్ ఐఎన్టియుసి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కొత్త బదిలీ నిబంధనలు కార్మికుల నైతిక స్థైర్యాన్ని దిగజార్చేలా, కుటుంబ జీవితం, ఉద్యోగ భద్రతలపై విపరీత ప్రభావం చూపేలా ఉన్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బీ.జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ వ్యవహారంపై ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే సీఎండీ బలరాం నాయక్, డైరెక్టర్లకు వినతిపత్రం అందజేశామని తెలిపారు. కొత్తగా విడుదల చేసిన బదిలీ సర్క్యులర్‌లో పర్చేజ్, కోల్ బ్రాంచ్, స్టోర్స్, రిక్రూట్మెంట్ సెల్, అకౌంట్స్ వంటి కీలక శాఖల్లో పనిచేసిన ఉద్యోగులను మళ్ళీ నియమించరాదన్న నిబంధన, కనీసం నాలుగేళ్లు పని చేసినవారికే బదిలీ అర్హత కల్పించడమూ, కేవలం రెండు సార్లు మాత్రమే రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్‌కి అవకాశం ఉండటం, మ్యూచువల్ ట్రాన్స్ఫర్‌కి 10 సంవత్సరాల్లో సంబంధిత ఏరియాలో అనుభవం ఉండకూడదన్న నిబంధనలు సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కార్మికులపై భారంగా మారాయని విమర్శించారు.

**ఉత్పత్తిపై ప్రభావం తప్పదు**

ఈ విధానాల వల్ల ఉద్యోగులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఉద్యోగ స్థిరత్వం, కుటుంబ సంక్షేమం ప్రశ్నార్థకమవుతోందని తెలిపారు. దీనివల్ల సంస్థ ఉత్పత్తి సామర్థ్యంపైనా ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా కార్మిక సంఘాలతో ఏ మాత్రం సంప్రదింపులు లేకుండా ఏకపక్షంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఐఎన్టియుసి తీవ్రంగా ఖండిస్తుందని కోట రవీందర్ రెడ్డి అన్నారు.

**నల్ల బ్యాడ్జీలతో తొలి దశ ఉద్యమం**

బదిలీ విధానాలను రద్దు చేయకపోతే సంస్థ వ్యాప్తంగా నిరసనల తుఫాను వెల్లివిరుస్తుందని స్పష్టం చేశారు. మొదటి దశలో అన్ని మైన్లు, శాఖలలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధుల్లో పాల్గొంటారని చెప్పారు. ఈ సమావేశంలో ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శులు గడ్డం తిరుపతి యాదవ్, ఎల్లంకి రామారావు, ఉయ్యాల కుమారస్వామి, మద్ది రాజు కుమార్, సోషల్ మీడియా ఇంచార్జి మేకల మారుతి యాదవ్, సెక్యూరిటీ విభాగం అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ఏరువాక కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సువర్చల సహిత ఆంజనేయస్వామి కళ్యాణం

**శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు**

**కళ్యాణాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు**


**భక్తులకు మహా అన్న ప్రసాదం ఏర్పాటు**



**చిగురుమామిడి మే 22(ప్రజా జ్యోతి):**
లోక కళ్యాణం కొరకు హనుమంతుడి అనుగ్రహం రాష్ట్ర ప్రజలపై ఎప్పటికీ ఉంటుందని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీ స్వయంభు పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా సువర్చల సహిత ఆంజనేయ స్వామి వారి కల్యాణాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన మంత్రికి ఆలయ అర్చకులు శ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నాని,తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకం లేకుండా ఆశీర్వచనం ఇవ్వాలని స్వామివారిని కోరినట్లు చెప్పారు. రాష్ట్రమంతా మంచి వర్షాలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో రాష్ట్ర ప్రజలు ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈనెల 23న నూతనంగా నిర్మించిన ఆలయంలో స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని భక్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఆలయానికి వచ్చిన భక్తులకు పెద్ద ఎత్తున మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద శ్రీరామోజు రాజకుమార్ భజన బృందం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భక్తి పాటలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,అర్చకులు ఆకవరం శివప్రసాద్,మోహన్ రెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ చిట్టమల్లశ్రీనివాస్,తేరాల సత్యనారాయణ,ముక్కెర సదానందం,తేరాల అమర్,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**కరీంనగర్ టౌన్,మే 22 ,ప్రజాజ్యోతి:**
నగరంలోని ఆదర్శనగర్ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదర్శనగర్ శివాలయం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం విఘ్నేశ్వర పూజతో వేడుకలకు అంకురార్పణ చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు మెతుకు కనకయ్య,కార్యదర్శి దామరపల్లి భూంరెడ్డి,ఉపాధ్యక్షులు ఉప్పమల్ల మల్లయ్య,గంధం లక్ష్మీనారాయణ దీపారాధన చేసి పూజలు ప్రారంభించారు. ఆలయ పూజారులు విశ్వపతి శర్మ,విష్ణు ఆధ్వర్యంలో ఫల పంచామృతాలు,వివిధ రకాల ద్రవ్యాలతో స్వామివారికి విశేష అభిషేకాలు చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా తమలపాకులతో అలంకరించారు,అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి ఇట్టినేని శ్రీనివాస్,కమిటీ సభ్యులు సిద్ద రాంమూర్తి,ఉప్పమల్ల రమణ రావు,ఇట్టినేని కోటేశ్వర్,కాలనీ మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఏక్తా యాత్రకు తరలిన శ్రేణులు



**చొప్పదండి, మే 22(ప్రజాజ్యోతి):**
హనుమాన్ జయంతిని పురస్కరించుకుని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం హిందూ ఏక్తా యాత్ర కు చొప్పదండి పట్టణ కేంద్రం నుండి భారీ సంఖ్యలో హిందూ బాంధవులు తరలి వెళ్లినట్టు బిజెపి పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ తెలిపారు. తరలి వెళ్ళిన వారిలోబిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, మంచికట్ల మల్లేష్, జిట్ట కుమార్, అనుకారి సాయికృష్ణ, కోటగిరి ప్రశాంత్, అర్థవెల్లి శ్రీనివాస్, దండే మహేష్, అనుమండ్ల కోటేష్, స్వర్గం కళ్యాణ్, చిల్ల మారుతి, ఎలిగేటి సుమన్, రాపెల్లి రంజిత్, చిల్ల వేణు, కొమ్మనవేని హరీష్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు దుర్గమ్మ తల్లి ఆశీస్సులు

**చొప్పదండి, మే 22(ప్రజా జ్యోతి):**



ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించినట్లు దుర్గమ్మ ఆలయ నిర్వాహకుడు చీకట్ల లచ్చయ్య తెలిపారు. నూతనంగా నిర్మించుకున్న దుర్గమ్మ ఆలయానికి కోరగానే బోరు ,మోటారు మంజూరు చేశారని హర్షం వ్యక్తం చేశారు. బోరు తవ్వకం పూర్తి చేసి గురువారం మోటారు బిగించడం పట్ల లచ్చయ్య ఆనందం వ్యక్తం చేశారు. అన్ని కుల సంఘాల తరపున, గ్రామ ప్రజల తరపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసినట్లు చెప్పారు. ఇందుకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## "ఆకలి తీర్చాలనే ఆలోచన గొప్పది"

### - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

రామగిరి, మే 22 (ప్రజాజ్యోతి) :అన్నదానంలో మానవతా విలువలు



ప్రతిఫలిస్తాయని, ఆకలితో ఉన్నవారికి భోజనం అందించడం అన్నింటికంటే గొప్ప సేవ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథనినియోజకవర్గంలోని మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాల సందర్భంగా వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన శిబిరాన్ని ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "భక్తుల ఆకలి తీర్చాలన్న ఆలోచనతో వాసవీ క్లబ్ చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో అభినందనీయమైనది. కేవలం ఫార్మాలిటీగా కాకుండా, ప్రతి ఒక్కరూ తృప్తిగా భోజనం చేయాలనే ఉద్దేశంతో సేవ చేస్తున్న విధానం ప్రశంసనీయం," అని అన్నారు. గత గోదావరి పుష్కరాల సందర్భంలోనూ వాసవీ క్లబ్, ఆర్యవైశ్య సంఘం కలిసి అన్నదానం నిర్వహించారని, అప్పట్లో తాను కూడా తన వంతు సహకారం అందించానని మధూకర్ గుర్తుచేశారు. వర్షాలు పడుతున్నప్పటికీ ఎలాంటి అసౌకర్యం లేకుండా రేకుల షెడ్డు ఏర్పాటు చేయడం వల్ల అన్నదాన కార్యక్రమం నిరాటంకంగా సాగుతున్నందుకు నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. "సేవే మన సంపద %-% అన్నదానంలో వైశ్యులు ఎప్పుడూ ముందుంటారు" అని ఆయన వ్యాఖ్యానించారు.

## ఖని లో ఐ ఎఫ్ టి యూ నిరసన




గోదావరిఖని , మే 22 (ప్రజా జ్యోతి):
మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు తో పాటు 28 పైగా మంది మావోయిస్టుల ఎన్కౌంటర్ను ఐఎఫ్టియు వివరంగా ఖండించింది.గురువారం సి పి ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ,సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ మాట్లాడుతూ అటవి సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ఆపరేషన్ కగారు పేరుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలో భాగంగా బూటకపు ఎన్కౌంటర్లు చేస్తుందని,మావోయిస్టు పార్టీని లేకుండా చేయాలనే లక్ష్యంతో మోడీ ప్రభుత్వం ఈ నరమేధానికి ఒడిగట్టిందని మండిపడ్డారు.బుధవారం జరిగిన బూటకపు ఎన్కౌంటర్లో అనేకమంది మావోయిస్టులు మృతి చెందారని,మృతులలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు 28 పైగా దళ సభ్యులు ఉన్నారని,పోలీసు బలగాలు చుట్టుముట్టి కాల్చి చంపడం ఆనవాయతిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికే సంవత్సర కాలంలో 500 మందిని హత్యలో అమాయకులు,సాధారణ ఆదివాసులు కూడా వున్నారన్నారు.శాంతియుత చర్చలకు సిద్ధమని ప్రకటించిన మావోయిస్టు పార్టీ ప్రతి పాదనను కనీసం పట్టించుకోలేదన్నారు.కేంద్ర ప్రభుత్వం ఫాసిస్ట్ విధానాన్నే అమలు చేస్తుందని విమర్శించారు.ఇప్పటికైనా మధ్య భారతంలో జరిగే నరమేధాన్ని ఆపాలని,అడవిని,అదివాసి ప్రాంతాలను ధ్వంసం చేయవద్దని,ఆదానీ,అంబానీ,ఇతర విదేశీ,స్వదేశీ కార్పొరేట్ కంపెనీల ధన దాహం కోసం బీజేపీ సర్కార్ ప్రజలు,ప్రజా నాయకుల హత్యలను ఆపాలని,ఆపరేషన్ కగార్ నీ వెంటనే నిలిపివేసి సైనిక బలగాలని వెనక్కి రప్పించాలని,ప్రభుత్వం చేస్తున్న ఈ హత్యలపై సుప్రీంకోర్టు చే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ,ప్రజాసంఘాల నాయకులు బి.అశోక్,చిలుక శంకర్,ఐ.రాజేశం,కొల్లూరి మల్లేష్,మెరుగు చంద్రయ్య,పైడిపల్లిరమేష్,ఎడ్లరవికుమార్,ఆర్.రాయమల్లు,పి.మొండయ్య ,ఎన్.సిబాబు,బి.రాజనర్సు,ఐ.సాంబయ్య,ఏ.చంద్రయ్య,కే.సదానందం,ఖా న్,పెళ్లి మల్లేశం పాల్గొన్నారు.

# కరీంనగర్ రైల్వే స్టేషన్ పునః ప్రారంభం

### వర్చువల్ విధానంలో ప్రారంభించిన ప్రధాని మోదీ

### హాజరైన మంత్రులు బండి సంజయ్,పొన్నం ప్రభాకర్






కరీంనగర్ రూరల్,మే 22 ,ప్రజాజ్యోతి:
అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అభివృద్ధి చేసిన కరీంనగర్ రైల్వే స్టేషన్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం ఉదయం వర్చువల్ విధానంలో పునఃప్రారంభించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు,ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ సహా కొంతమంది నాయకులు ప్రతిదానికి లేఖలు రాసి చేతులు దులుపుకున్నారని ఇప్పుడు ఇంత అభివృద్ధి జరుగుతుంటే ఇదంతా మావల్లే జరిగిందని వాళ్లు ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు,మాటలు కాదు... బుల్లెట్ దిగిందా? లేదా? చూడాలి" అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఎవరి హయాంలో రైల్వే స్టేషన్ల అభివృద్ధి చెందాయో కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణే నిదర్శనమన్నారు.అతి త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను సైతం అమృత్ భారత్ పథకంలో చేర్చి ఆధునీకరిస్తామన్నారు.కరీంనగర్ నుండి హసన్ పర్తి వరకు 61 కి.మీల నూతన రైల్వే లైన్ నిర్మాణంపై సర్వే పూర్తి చేసి డిటైల్ ప్రాజెక్టు రిపోర్టు కూడా తయారు చేశామన్నారు.ఈ నూతన లైన్ నిర్మాణానికి రూ.1480 కోట్ల వ్యయం అవుతుందని డీపీఆర్ లో పేర్కొన్నారని, దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రతిరోజు రైలు నడపాలని తనతోపాటు పొన్నం ప్రభాకర్ సైతం లేఖలు రాశారని, అయితే రదీ, సాంకేతిక కారణాల రీత్యా అది సాధ్యపడలేదన్నారు. వారానికి రెండు సార్లు నడుస్తున్న ఈ రైలును వారానికి 4 సార్లు నడిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈరోజు దేశవ్యాప్తంగా ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రారంభించుకోవడం సంతోష కరణం అని తెలిపారు,గత 11 ఏళ్లలో తెలంగాణలో 20కి పైగా ప్రాజెక్టులు… 2,298 కిలోమీటర్ల మేర పనులు చేపట్టినం. ఒక్క తెలంగాణలోనే 42 వేల 119 కోట్ల రూపాయల విలువైన రైల్వే పనులు ప్రస్తుతం వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే బడ్జెట్ లో తెలంగాణ రైల్వే ప్రాజెక్టులకు 5 వేల 337 వేల కోట్ల రూపాయలు కేటాయించినట్లు పేర్కొన్నారు,కరీంనగర్ రైల్వే స్టేషన్ గతానికి, ఇప్పటికీ ఉన్న తేడా చూడండి... రూ.27 కోట్లకుపై వెచ్చించి ఆధునీకరణ పనులు పూర్తి చేసినంక స్టేషన్ రూపురేఖలే మారిపోయిన్. ఎయిర్ పోర్టును తలపిస్తోంది. లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, ఏసీ వెయిటింగ్ హాళ్లు, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, టాయిలెట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు, సోలార్ పవర్ ప్లాంట్, రోడ్ల అభివృద్ధి, ప్లాట్‌ఫారం షెల్టర్‌ల ను చూస్తుంటే ముచ్చటేస్తోంది. రాత్రిపూట ఇంకా అందంగా కన్పిస్తోంది. ప్రజలంతా ఇక్కడికి వచ్చి సెల్ఫీలు దిగుతున్నారంటే అర్థం చేసుకోవచ్చున్నారు,ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ తాను ఎంపీగా అధికారంలో ఉన్నప్పుడు ఫర్టిలైజర్,లారీ అసోసియేషన్, హమాలీ కార్మికులు లోడింగ్ అన్ లోడింగ్ సమస్య అవుతుంది అని వారి విజ్ఞప్తి మేరకు కొంత అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు.మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రయాణికుల సౌకర్యార్థం తక్కవ కాలంలో పునరాభివృద్ధి చేసుకొని ప్రారంభం చేసుకోవడం సంతోషం అన్నారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను కోరుతూ కరీంనగర్ టూ తిరుపతి రైల్ సర్వీస్ ప్రతి రోజు నడిపే విధంగా లేదా కనీసం వారానికి నాలుగు రోజులు నడిపేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల కోరిక మేరకు ముంబయి, షిరిడి ప్రతి రోజు రైలు సర్వీసును నడపాలని కేంద్ర హోంశాఖ మంత్రి ని, రైల్వే అధికారులకు కోరారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మల్కా కొమురయ్య,అంజి రెడ్డి, హాజరయ్యారు. రైల్వే అధికారులు, వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు,



# కోనరావుపేటలో దొంగల బీభత్సం

### - హెూల్ సేల్ దుకాణంలో దొంగతనం

### -రూ.8 వేల నగదు, రూ.30 వేల సామాగ్రి చోరీ

కోనరావుపేట:మే. 22(ప్రజా జ్యోతి):
కోనరావుపేట మండల కేంద్రంలో దొంగలు బీభత్సం సృష్టించారు. మండలంలోని మరిమడ్ల గ్రామానికి చెందిన పుల్కం జలంధర్ కోనరావుపేటలో స్థానికంగా హెూల్ సేల్ షాప్ నిర్వహిస్తున్నాడు. బుధవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు షాప్ తాళాలు పగలగొట్టి లోపలికి చొరబడి రూ.8వేల నగదుతో పాటు 30 వేల విలువైన సిగరెట్ తదితర వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు. జలంధర్ రోజు మాదిరిగా ఉదయం షాప్ కి వచ్చేసరికి తాళం పగలగొట్టి సామాగ్రి చిందరవందరంగా ఉండడంతో పోలీసులకు సమాచారం అందించగ ఎస్ఐ రాహుల్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలను సేకరించారు. క్లూస్ టీమ్ , పోలీస్ జాగిలంతో పరిసరాలను తనిఖీ చేయించి, ఫింగర్ ప్రింట్స్ ను సేకరించారు. బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఏఎస్సై ఎన్ తిరుమలబాబు తెలిపారు.





# ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రాదాన్యత రంగాలలో రుణాల పంపిణీ మరింత పెంచాలి**

**డిజిటల్ గ్రామాల తయారీకి సమగ్ర కార్యాచరణ రూపొందించాలి**

**బ్యాంకర్లతో డీసీసీ డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మే -22:** ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బ్యాంకర్లను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి బ్యాంకర్లతో డీసీసీ ,డీ.ఎల్.ఆర్.సి సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ, గత సంవత్సరంతో పోలిస్తే ఇంటి రుణాలు, విద్యా రుణాలు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రుణాల పంపిణీ తగ్గడానికి గల కారణాలను కలెక్టర్ సమీక్షించి ప్రాధాన్యత రంగాలలో బ్యాంకింగ్ సేవలు తగ్గకుండా చూడాలని అన్నారు. జిల్లాలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని అందులో పూర్తి స్థాయిలో ప్రజలు డిజిటల్ లావాదేవీలు వినియోగించేలా చూడాలని, ప్రభుత్వం తరుపున అందే పథకాలు కూడా ఆన్ లైన్ లో లబ్ధిదారులకు అందాలని అన్నారు. డిజిటల్ గ్రామాల తయారీకి సమగ్ర కార్యాచరణ 15 రోజులలో సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. 2024-25 లో జిల్లాలోని రైతులకు పంట రుణాల క్రింద 1864 కోట్లు పంపిణీ లక్ష్యానికి గాను 1358 కోట్ల పంపిణీ చేశామని, వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీ కు నిర్దేశించిన లక్ష్యం చేరుకున్నామని, ఇదే దిశగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో పెట్టుకున్న లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. 2025-26 సంవత్సరంలో రైతులకు అందించే స్కేల్ ఆఫ్ లోన్ డిస్ట్రిబ్యూషన్ పెంచాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీ పై దృష్టి సారించాలని అన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు వ్యవసాయ టర్మ్ రుణాల లక్ష్యాల సాధనలో వెనుకబడిందని, ఈ సంవత్సరం మెరుగ్గా రుణాలు పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు.ఎం.ఎస్.ఎం.ఈ లకు. 2024-25 లో 1364



కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా 951 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. 5 వేల 844 స్వశక్తి సంఘాలకు 469 కోట్ల 37 లక్షలు బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు రుణాల పంపిణీ పెంచాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద విజయవంతంగా నడుస్తున్న వ్యాపార యూనిట్లకు ప్రచారం కల్పించాలని అన్నారు. మరో 2 నెలలో వి హబ్ కూడా అందుబాటులో వస్తుందని, మహిళలు మరింత వ్యాపార రంగంలో ఎదిగేందుకు బ్యాంకుల కూడా ముందుకు రావాలని అన్నారు .ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్ , వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్ లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**యువతకు ఉపాధి కల్పన కోసం పి.ఎం.ఈ.జి.పి పథకం అమలు**

**పి.ఎం.జే.జే.బీ.వై ద్వారా పేదలకు 2 లక్షల జీవిత బీమా**

**పి.ఎం.ఎస్.బీ.వై ద్వారా తక్కువ ప్రీమియంతో ప్రమాద బీమా**

**కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే -22:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి కల్పన, బీమా పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో కోరారు.యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (పి.ఎం.ఈ.జి.పి), పేదలకు జీవిత బీమా కల్పించేందుకు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన (పి.ఎం.జే.జే.బీ.వై), ప్రమాద బీమా కల్పించేందుకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పి.ఎం.ఎస్.బీ.వై) పథకాలను అమలు చేస్తుందని అన్నారు.పి.ఎం.ఈ.జి.పి పథకం దరఖాస్తు చేసుకోవాలంటే 18 సంవత్సరాలు వయస్సు,8వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని, ఈ పథకం కింద తయారీ రంగం యూనిట్ స్థాపనకు 50 లక్షల, సేవారంగం యూనిట్స్ స్థాపనకు 20 లక్షల రూపాయలకు మించకుండా కొత్త వ్యాపారాలు ప్రారంభించేందుకు నూతన రుణాలు సబ్సిడీలు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చిన్న మధ్య తరహా పరిశ్రమలు విస్తరణకు కూడా ఈ పథకాన్ని వినియోగించుకోవచ్చని, ఆన్ లైన్ **kvicon-line.gov.in** వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.18 నుంచి 50 సంవత్సరాలు గల వారు తప్పనిసరిగా పి.ఎం.జే.జే.బీ.వై జీవిత బీమా కలిగి ఉండాలని, బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ద్వారా ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చని, 55 సంవత్సరాల వరకు ఈ పాలసీని డేటా పునరుద్ధరించుకోవచ్చని తెలిపారు. పి.ఎం.జే.జే.బీ.వై క్రింద ఏటా 436 రూపాయల ప్రీమియం చెల్లిస్తే ఏ కారణం



చేత మరణించినా 2 లక్షల రూపాయల బీమా అమలు అవుతుందని అన్నారు. 18 నుంచి 70 సంవత్సరాలు గల వారు తప్పనిసరిగా పి.ఎం.ఎస్.బీ.వై ప్రమాద బీమా కలిగి ఉండాలని, బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ద్వారా ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చని, పి.ఎం.ఎస్.బీ.వై క్రింద ఏటా 20 రూపాయల బీమా చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణం లేదా శాశ్వత వైకల్యానికి 2 లక్షల రూపాయలు, పాక్షిక వైకల్యానికి లక్ష రూపాయల బీమా అమలు అవుతుందని అన్నారు.ప్రజల ప్రయోజనార్థం అమలు చేస్తున్న పి.ఎం.ఈ.జి.పి, పి.ఎం.ఎస్.బీ.వై, పి.ఎం.జే.జే.బీ.వై వంటి పథకాలను ప్రజలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలను మూసివేయాలి

**విద్యార్థి సంఘ నాయకులు గట్టు సాయిరాం**

**జమ్మికుంట, మే22( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణం లో పర్మిషన్ లేకుండా నడుస్తున్న కాకతీయ పాఠశాలను వెంటనే మూసివేయాలని విద్యా సంఘ నాయకులు గట్టు సాయిరాం ఆరోపించారు.. ఈ సందర్భంగా సాయిరాం మాట్లాడుతూ పాఠశాలకు కనీసం స్కూల్ బోర్డు లేదని, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ నియమ నిబంధనల ప్రకారం అనుమతి పత్రాలు కూడా విరుధంగా ఉన్నాయని ఆరోపించారు. ఒక పాఠశాల పేరు పెట్టి దానిపైన మరో పాఠశాల నడిపించడం ఎలా సాధ్యమవుతుందో అధికారులు తెలపాలని డిమాండ్ చేశారు. ఇలాంటి పాఠశాల కు సహకరిస్తున్న కరీంనగర్ డీఈఓ ని వెంటనే విధుల నుంచి తొలగించాలని, పాఠశాలను సీజ్ చేయాలని కోరారు.



# నేడు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు 94.54 శాతం విద్యార్థులు హాజరు

**ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మే-22:** నేడు జిల్లాలో జరిగిన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు 94.54 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ పరీక్షకు (1124) మంది హాజరు కావాల్సి ఉండగా, (1063)మంది హాజరు కాగా,(61) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఈ రోజు 94.54 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.



# హిందూ ఏక్తా యాత్ర ర్యాలీకి పటిష్ట బందోబస్తు

**400 మంది పోలీసులతో బందోబస్తు**

**కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం**

**కరీంనగర్ క్రైం,మే 22 ,ప్రజాజ్యోతి:** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం కరీంనగర్ నగరంలో నిర్వహించనున్న హిందూ ఏక్తా యాత్ర ర్యాలీ కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు.ఈ సందర్భంగా ర్యాలీ విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులకు ఆయన బ్రీఫింగ్ నిర్వహించామని సుమారు 400 మంది పోలీసు అధికారులు బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు.సున్నితమైన ప్రాంతాల్లో స్టాటిక్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, రూఫ్‌టాప్ నిఘా, మొబైల్ పెట్రోలింగ్ పార్టీలు వంటి పలు రకాల విధులను కేటాయించినట్లు కమిషనర్ తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన అన్ని చోట్ల దారి మళ్లింపు చర్యలు చేపట్టినట్లు వివరించారు. హిందూ ఏక్తా యాత్ర శోభాయాత్రకు సంబంధించి పోలీసు శాఖ తరపున అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టినట్లు కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు,



## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుని పుట్టినరోజు వేడుకలు



**కొనరావుపేట: మే.22(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని నిమ్మపెల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం గ్రామంలోని కూడలి వద్ద కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అజీమ్ నాగరాజు శ్రీను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## నిఘా నీడలో హిందూ ఏక్తయాత్ర

### బందోబస్తును పరిశీలించిన పోలీసు కమిషనర్




**కరీంనగర్ క్రైం,మే 22 ,ప్రజాజ్యోతి:** హనుమాన్ జయంతి పురస్కరించుకుని గురువారం కరీంనగర్ నగరంలో నిర్వహించిన హిందూ ఏక్తాయాత్రలో ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన నిఘా పెట్టారు,ర్యాలీ కొరకు కేటాయించిన బందోబస్తును కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.భద్రతా చర్యలలో భాగంగా, ర్యాలీ కొరకు కేటాయించబడిన పోలీసు కమాండ్ కంట్రోల్ బస్సులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు,వాటి పని తీరును కరీంనగర్ పోలీసు కమీషనర్ పరిశీలించారు.భద్రతకు ఎటువంటి లోపం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు




**జమ్మికుంట,మే22( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో దళిత వైతాళికుడిగా పేరుగాంచిన భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. గురువారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసారు. సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం స్వతంత్ర రాకముందు నుండే 1906 నుండి 1930 వరకు అనేక సంఘ సంస్కరణలు చేపట్టి, ఆంధ్రా సభ అనే సంస్థను స్థాపించి, 23 దళిత మహిళల హాస్టల్ లను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప వ్యక్తి ఆయన అన్నారు. అందులో భాగంగానే దళితుల అభ్యున్నతికి సాంఘిక, సంక్షేమ కార్యక్రమాలు, దళిత మహిళల అభ్యున్నతి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. నేటి యువతరం ఆయన చూపిన బాటలో నడిచి, సమసమాజ స్థాపనకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ నరేష్, వికాస్ , ఆర్.ఐ. భాస్కర్, సినియర్ అసిస్టెంట్ వాణి,టీపీబీ ఓ దీపికా, ఎస్ ఐ. మహేష్,వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్,కుమార్, మొగిలయ్య, పాషా, కుమార్ ,రాజేందర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కొండగట్టులో అనారోగ్యానికి గురైన వృద్ధురాలిని మోసుకెళ్లి ఆసుపత్రికి తరలించిన మహిళా కానిస్టేబుల్

**మాల్యాల,మే22, ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లాలోని మాల్యాల మండలం కొండగట్టు లో హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో దర్శనానికి వచ్చిన ఓ వృద్ధురాలు అకస్మాత్తుగా అస్వస్థత



కు గురి కాగా అక్కడే విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ స్వరూప ఆ వృద్ధురాలి నీ సుమారు 100 మీటర్లు మోసుకెళ్లి 108 లో ఆసుపత్రికి తరలించారు ఇలా తీసుకెళ్లాడని చూసిన భక్తులు కానిస్టేబుల్ స్వరూప ని అభినందించారు

# హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా సేవలు

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - రంగంపల్లి లోని సఖీ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి),, మే -22:** హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రంగంపల్లి లోని సఖీ సెంటర్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా రిలీఫ్ రావాలని, ఇటువంటి కెసుల పై ఆధిక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. సఖీ సెంటర్ కు వచ్చిన మహిళల సమస్య పరిష్కారానికి కృషి చేసి వారిని రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు..సఖి సెంటర్ కు వచ్చే బాధితులకు



అవసరమైన కౌన్సిలింగ్ అందించాలని, వివిధ కేసులలో అవసరమైన సందర్భంలో న్యాయ సలహా సైతం అందించాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖని లో ఒక మహిళను, ఆమె పిల్లలను 3 సంవత్సరాల పాటు అక్రమంగా నిర్బంధించిన మెస్త్రీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గోదావరిఖని ఏసిపి ని ఆదేశించారు.ప్రస్తుతం ప్రతినెల దాదాపు 20 మంది మహిళలు సఖి సెంటర్ ను ఆశ్రయిస్తున్నారని , గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తూ సఖీ సెంటర్ ద్వారా అందించే సేవల గురించి ప్రచారం కల్పించి , సఖి సెంటర్ కు వచ్చే బాధితుల సంఖ్య పెంచాలని కలెక్టర్ అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను కాల్చి చంపడంపై సీపీఐ(ఎం) ఖండన

### కేంద్రం ప్రభుత్వం శాంతిచర్చలు జరపాలి

### సిపిఐ(ఎం) పార్టీ ఇల్లందకుంట మండల కార్యదర్శి చెల్పూరి రాము

**జమ్మికుంట, మే22( ప్రజాజ్యోతి ):** చత్తీస్ఘడ్‌లోని నారాయణపూర్ అడవుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత నంబాల కేశవరావుతోపాటు 27 మంది మావోయిస్టులను కేంద్ర బలగాలు కాల్చి చంపడాన్ని సిపిఐ(ఎం) పార్టీ ఇల్లందకుంట మండల కార్యదర్శి చెల్పూరి రాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒకవైపు మావోయిస్టులు చర్చలు జరుపుదాం, శాంతియుతంగా సమస్యను పరిష్కరిద్దాం, ఆయుధాల విషయాన్ని కూడా చర్చిద్దామంటూ కేంద్ర ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేశారనీ, లేఖలు రాశారని గుర్తు చేశారు. అయినా కేంద్ర ప్రభుత్వం మూర?ంగా నక్సలైట్లను అదేవిధంగా ఆ పేరుతో గిరిజనులను కాల్చి చంపే నరహంతక చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు. గత నాలుగు నెలల నుండి కేంద్ర బలగాలు చత్తీస్గడ్ జార?ండ్ తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దుల్లో కుబింగ్ పేరుతో దాదాపు 500 మంది నక్సలైట్లను చంపినామని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రెస్ మీట్ పెట్టడం అదేవిధంగా 2026



మార్చి 31 వరకు ఈ దేశంలో నక్సలైట్లను చంపుతామని డెడ్ లైన్ పెట్టడం సరైన విధానం కాదని మావోయిస్టులు ఈ దేశంలోనే అట్టడుగు వర్గాలకు వారి సమస్యలను పరిష్కరించాలని వారు అడవి బాట పట్టారని వారితో చర్చలు జరిపి ప్రజా సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి నంబాల కేశవరావు ని పట్టుకుని చంపి ఎన్కౌంటర్లు మృతి చెందారని తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని చత్తీస్ఘడ్ అడవుల్లో కార్పొరేట్ సంస్థలకు అక్కడ ఉండే ఖనిజ సంపాదనంతా ధారాదత్తం చేయడానికి ఆటంకంగా ఉన్నదని, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా మావోయిస్టుల చర్చల ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించి శాంతియుత వాతావరణానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అమాయక ప్రజలపై సాగిస్తున్న నరమేధానికి స్వస్తి పలకాలని కోరారు.

# రైతులు ముందస్తు సాగుకు సన్నద్ధం అవ్వాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-ప్రకృతి వైపరీత్యాల తో కలిగే పంట నష్టాలను తగ్గించాలి**

**సాగు సమయాల్లో పాటించాల్సిన మార్పుల పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -22:** జిల్లాలో వ్యవసాయ రంగాన్ని కాపాడుకునేందుకు ముందస్తు పంటల సాగుకు రైతులు సిద్ధం కావాలని , ఈ దిశగా ప్రభుత్వం నుంచి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణంగా వానాకాలం పంట జూన్ నుండి అక్టోబర్ వరకు,యాసంగి పంట నవంబర్ నుండి మార్చ్ వరకు ఉంటుందని,కాల క్రమేణా వానాకాలం పంట నవంబర్ వరకు, యాసంగి పంట మే మొదటి వారము వరకు పొడగింపబడుతున్నాయని, దీని వలన రైతులు చాలా నష్టపోతున్నారని కలెక్టర్ తెలిపారు.గతంలోనూ, ఇటీవల యాసంగి లోనూ ఈదురు గాలులు, అకాల, భారీ వర్షాలు, వడగళ్ళ వానలతో వరి, మొక్కజొన్న, మిర్చి, కూరగాయలు, పండ్ల తోటలకు,వేరు వేరు దశలలో ఉన్న పంటలకు నష్టం వాటిల్లిందని అన్నారు. తెలంగాణలో సాధారణంగా వడగండ్ల వానలు ఏప్రిల్ మాసం నుండి కురుస్తూ ఉంటాయని ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వడగండ్ల వానలను, భారీ వర్షాలను తప్పించుకునే ప్రయత్నంలో భాగంగా వరి పంట ముందస్తు సాగుకు రైతులు సిద్ధమవ్వాలని అన్నారు . వానా కాలం వరి పంట సాగును ముందస్తుగా చేపట్టడం వలన పంటను అక్టోబర్ 3వ వారం నుంచి నవంబర్ మొదటి వారం లోపు కోతలు జరుగుతాయని, అలాగే యాసంగి వరి నారును నవంబర్ 15 నుండి 20 కల్లా సిద్ధం చేసుకుంటే, పంటను మార్చి 3వ వారం నుండి ఏప్రిల్ మొదటి వారాని కల్లా కోసుకోవచ్చని అన్నారు. 140 రో జుల అంతకన్నా ఎక్కువ దీర్ఘకాలిక పంటలకు మే 25 నుండి జూన్ 10 మధ్యలో , 135 రోజుల పంట కాలం కలిగిన మధ్యకాలిక పంటలకు జూన్ 15 నుండి జూన్ 30 వరకు, 120 రోజుల పంట కాలం



కలిగిన పంటలకు జూలై 15%ష్ట్ర% వరకు నార్లు పోసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వానాకాలం లో దీర్ఘకాలిక రకాలను సాగు చేయాలనుకునే రైతులు రోహిణి కార్తె లో అంటే మే ఆఖరి వారము లో నారు పోస్తే మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందని, జూన్ మొదటి / రెండవ వారము దాటి నార్లు పోస్తే పూత సమయం లో చలి వలన గొలుసు పూర్తిగా బయటకు రాక గింజ నల్ల పడటం, వర్షాల వలన దిగుబడి తగ్గే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. వానాకాలం పంట కోతను అక్టోబర్ 3వ వారం నుంచి నవంబర్ మొదటి వారంలోపు పూర్తి చేయడం, యాసంగి నారు నవంబర్ 15 నుంచి 30 మధ్య సిద్ధం చేసుకోవడం ద్వారా చలి వాతావరణాన్ని తప్పించుకోవడం జరుగుతుందని అన్నారు. యాసంగి లో అనురాధ కార్తె లో అంటే నవంబర్ 20 నుండి డిసెంబర్ 2 వరకు యాసంగి వరి నార్లు పోసుకోవాలని , తద్వారా ఏప్రిల్ మొదటి వారము లోపు కోతలను ముగించు కోవచ్చని అన్నారు. అకాల వర్షాలు ప్రకృతి వైపరీత్యాలనుంచి పంటలను కాపాడుకునేందుకు రైతులు ముందస్తు సాగు ముందుకు రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

# పెద్ద వానోస్తే కష్టమే.. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

**అసలు పట్టణం లో డ్రైనేజీలు ఉన్నాయా లేవా అనేలా ఉంది**

**చిన్నవానకే ఇలా ఉంటే అదే పెద్ద వాన వస్తే కష్టమే**

**నివాసాల మధ్యే మురుగు నీరు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు**



**జగిత్యాల టౌన్, మే 22,(ప్రజాజ్యోతి)** జగిత్యాల పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది మెయిన్ రోడ్లు, కాలనీలలో సరైన డ్రైనేజీలు లేక పెద్ద వానలు కురిస్తే వరద రోడ్లపైనే నిలుస్తుంది.టౌన్ లో జనాభా రోజురోజుకు పెరుగుతుంది. అందుకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థ లేదు దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చిన్న పాటి వర్షానికే నడిబొడ్డున ఉన్న టవర్ ప్రాంతంలో వర్షం నీరు రోడ్డు మీదికి వచ్చి చిన్న చెరువులా తలపిస్తుంది ప్రతి సంవత్సరం ఇలానే రోడ్డు పైకి నీరు చేరి వచ్చి పోయే వాహనదారుల వలన పాద చారులపై వర్షం నీరు పడి పాదచారులు ఇబ్బందుల పాలు అవుతున్నారు.వర్షాకాలం మొదలవక ముందే ఈ చిన్న పాటి వర్షంకే నీళ్లు ఇలా వస్తే ముందు వచ్చేది వర్షాకాలం ఇంకా ఎలా ఉంటుందో అని ప్రజలు వాపోతున్నారు.ఇంత పెద్ద జిల్లాలోని జగిత్యాల పట్టణం పరిస్థితి ఇలా ఉంటే చిన్న చిన్న గ్రామాల పరిస్థితి ఎలా ఉంటుందో అని అనుకుంటున్నారు. కొన్ని సంత్సరాల క్రిందట నిర్మించిన గటేరులే ఇప్పటివరకు ఉండడం మూలంగా నీరు వెళ్ళకుండా రోడ్డు పైకి వచ్చి ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. అవసరం ఉన్నచోట మోరీలు నిర్మిస్తే ఈ బాధలు ఉండవు అని ప్రజలు వాపోతున్నారు పెద్ద పెద్ద నాయకులు జగిత్యాల లో ఉండి కూడా ఏమీ లాభం లేదు అని వాపోతున్నారు తక్షణమే అధికారులు స్పందించి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని వెడుకుంటున్నారు.మునిసిపల్ అధికారులు కొత్త భవనాలకు పర్మిషన్ ఇచ్చేప్పుడే సెట్ బ్యాక్ గుర్తించి పర్మిషేన్ ఇస్తే మంచిది రాజకీయాలకు అతీతంగా రోడ్ వెడల్పు చేసి ప్రజల ఇక్కట్లు తీర్చి జగిత్యాల అభివృద్ధికి తోడ్పడలని ప్రజలు కోరుకుంటూన్నారు.





## లింగ సమానత్వంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

**అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత**

**జగిత్యాల, మే22,ప్రజాజ్యోతి:**



లింగ సమానత్వం పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హై స్కూల్ లో జరుగుతున్న ఐదు రోజుల ఉపాధ్యాయులు వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి హాజరై ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగిస్తూ లింగ సమానత్వం పై మాట్లాడుతూ మహిళలకు పురుషులకు రాజ్యాంగం సమాన హక్కు కల్పించింది అని మన పాఠశాలలో గాని మన ఇంటిలో గాని బాలబాలికలను సమానంగా చూడాలని కోరారు విద్యార్థులను బాగా చదివించాలి ముఖ్యంగా బాలికల విద్యను ప్రోత్సహించాలని మంచి విద్యావంతురాలైన స్త్రీ కుటుంబాన్ని చక్కగా పోషిస్తుందని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలు చాలా చక్కగా పనిచేస్తున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము జగిత్యాల అర్బన్ మండల విద్యాధికారి చంద్రకళ రిసోర్స్ పర్సన్స్ సిహెచ్ పి శ్రీనివాస్ నాయుడు కృష్ణ సాయి రాజకుమార్ చంద్రశేఖర్ దేవేందర్ రెడ్డి జగదీశ్వర్ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ని కలిసి వినతిపత్రం సమర్పించిన గంగపుత్రులు

**జగిత్యాల్ టౌన్,మే 22, (ప్రజాజ్యోతి)**



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసిన జగిత్యాల పట్టణ గంగపుత్ర సంఘ సభ్యులు.వచ్చే నెలలో జరిగే గంగమ్మ తల్లి బోనాల జాతర సందర్భంగా జగిత్యాల మున్సిపల్ ఆధ్వర్యంలో టెంట్ చలువ పందిళ్లు లైటింగ్ కుర్చీలు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గంగమ్మ తల్లి బోనాల జాతరకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గంగపుత్ర సంఘ సభ్యులు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుమ్ముల అంజయ్య, కుల పెద్ద మనుషులు కట్లకుంట శంకర్ ఆరుమూళ్ళ దేవయ్య సంఘ సభ్యులు బింగి రాజేశం కునారపు భీమేష్ అరుమూళ్ళ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పార్క్ సంది లో ప్రయణమా జర పైలం

**పట్టించుకునే అధికారులే లేరా**

**రోడ్ ను త్రవ్వి అసంపూర్తిగా పూడ్చిన వైనం**

**చిన్నపాటి వర్షానికి స్కిడ్ అయి పడుతున్న వాహన దారులు పాదచారులు**

**జగిత్యాల, మే22 ,(ప్రజాజ్యోతి)**



జగిత్యాల పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ సమీపంలో ఉన్న రోడ్డును గత నెలలో త్రవ్వి దానిని పుడ్చకుండా కనీసం మట్టి పోయకొండ వదిలి పెట్టిన అధికారులు ఈ రోడ్డు లో నిత్యం చాలా మంది వాహనాల ద్వారా, పాదచారులు నడుస్తుంటారు ఈ రోడ్డులో గురువారం కురిసిన వర్షానికి మొర్లు ఎక్కడ ఉన్నాయి తెలియక త్రవ్విన గుంతలో వాహన దారులు వాహనాలా మీద నుండి పడిపోవడం జరిగింది. ముందస్తుగానే ఇలా జాగుతుంది అని ఈ నెల 14వ తేదీన ప్రచురణ అయినా న్యూస్ నీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారుల చర్యలు శూన్యం. ఇప్పటికైనా అధికారులు నిద్రలో నుంచి మేలుకోని సమస్యను పట్టించుకోని పరిష్కరించాలని పట్టణ ప్రజలు వేడుకుంటున్నారు.